RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 | సంచిక : 56 | మంగళవారం 9. 6. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

# ప్రపంచస్థాయి నగరంగా.. హైదరాబాద్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- మియాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన
- మొత్తం రూ.1,674.74 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులు
- హైదరాబాద్ పరిధిలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేశాం
- అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా స్పష్టమైన సరిహద్దులతో కార్పొరేషన్లను
- హైదరాబాద్‌లో తలెత్తకుండా ఉండేందుకు నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు

హైదరాబాద్ తెలంగాణ వాణి)
హైదరాబాద్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఖానామెట్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవనంతో పాటు మియాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1,674.74 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపనలు చేశారు.
ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే నగరంగా ఉన్నప్పుడు పరిపాలనా పరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే హైదరాబాద్ పరిధిలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా స్పష్టమైన సరిహద్దులతో కార్పొరేషన్లను రూపొందించామని చెప్పారు. కార్పొరేట్ కంపెనీల కార్యాలయాలకు ఏమాత్రం తీసిపోని విధంగా కార్పొరేషన్ కార్యాలయ భవనాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. మియాపూర్‌లో ద్విముఖ వంతెన, రెండు అండర్‌పాస్‌లు, మియాపూర్ నుంచి ఆల్విన్ క్రాస్ రోడ్ వరకు ఐదు వరుసల ద్విముఖ పైవంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా తగ్గించేందుకు మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దేశంలోని ప్రధాన నగరాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ.. ముంబైలో ట్రాఫిక్ జామ్‌లు, వర్షాలు వస్తే రోడ్లపై నీరు నిలిచిపోవడం, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల కారణంగా కంపెనీలు హైదరాబాద్‌కు తరలివస్తుండటం, ఢిల్లీలో కాలుష్యం కారణంగా పాఠశాలలు, కార్యాలయాలు మూసివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు

# ఇకపై రెండు నెలలకు ఒకసారి ఇండియా కూటమి కీలక నిర్ణయం

- న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కీలక సమావేశం
- ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ , పేపర్ లీక్‌లు, విదేశాంగ విధానంపై సుదీర్ఘంగా చర్చ
- ఆమ్ ఆద్మీ, డీఎంకే పార్టీలు ఇండియా కూటమి కీలక సమావేశానికి దూరంగా




# ఎబోలా వైరస్ విజృంభణ

## విదేశీ ప్రయాణికుల తప్పుడు అడ్రస్‌లపై మంత్రి సీరియస్ ఆదేశాలు

- ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ సహా వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలి
- మర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్, తదితర అంశాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహా సోమవారం సెక్రటేరియట్‌లో సమీక్ష
- అనుమానిత శాంపిల్స్ సేకరణ, టెస్టులు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదు

# రూ.లక్ష కోట్లకుపైగా విలువైన భూములను రక్షించాం

- గడిచిన రెండేళ్లలో రూ. లక్ష కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ స్థలాలు స్వాధీనం
- చెరువుల భూములు, నాలాలను రక్షించి ప్రభుత్వానికి అప్పగింత
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

# ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే అమల్లోకి తేవాలి

- టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



ప్రభుత్వ, ప్రైవేట్
- కాలేజీలకు ఈ ప్రభుత్వం కనీసం అఫిలియేషన్‌లు ఇవ్వలేదు
- డిగ్రీ అడ్మిషన్లను గందరగోళంగా మార్చేశారు.
- రూ.11 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- జీవో 7ను రద్దు చేయాలి

# పీజీ వైద్య విద్యార్థులపై పేషెంట్ అటెండర్ దాడి

## ఆందోళనకు దిగిన వైద్యులు



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చెరువులో 10 టన్నుల చేపలు మృతి

జిల్లా జూలూరుపాడు మండలం భోజ్యాతండాలోని దండ్యాల చెరువులో భారీ విషాదం



# 'ఆర్ఎస్ఎస్ నేపథ్యం బయటపడింది

## సీఎం రేవంత్ రెడ్డిపై విజయన్ తీవ్ర విమర్శలు

- 'హైడ్రా' అంశంపై మరోసారి తీవ్ర రాజకీయ దుమారం
- సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశం
- ఇది ఆయన ఫాసిస్ట్ మనస్తత్వాన్ని బట్టబయలు చేస్తోంది
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్రంగా స్పందన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'హైడ్రా' అంశంపై మరోసారి తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. బెంగళూరులో జరిగిన ఓ సదస్సులో హైడ్రా ఏర్పాటుపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. 'హైడ్రా'ను హిట్లర్ స్ఫూర్తితో ఏర్పాటు చేశానని సీఎం రేవంత్ చెప్పడంపై కేరళ మాజీ ముఖ్య మంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది ఆయన ఫాసిస్ట్ మనస్తత్వాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు.

# రాష్ట్రంలో మా ప్రభుత్వం వస్తే ఆదాయ పన్ను కడతాం

- సింగరేణి కార్మికులకు కిషన్ రెడ్డి బంపరాఫర్
- హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ ఎఫ్ఎన్‌సీసీ లో నిర్వహించిన మీడియా సమావేశం
- కాంగ్రెస్ హయాంలో కోల్ అంటే స్కామ్, అవినీతి, అనిశ్చితికి కేరాఫ్‌గా ఉండేది



- కోల్ మైన్స్‌ను కూడా సుప్రీంకోర్టు రద్దు చేసింది
- ప్రస్తుతం దేశంలో 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు
- అండర్ గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం



# ఎన్డీయేకు 20మంది లోక్‌సభ టీఎంసీ ఎంపీల మద్దతు

- పశ్చిమ బెంగాల్‌లో కీలక రాజకీయ పరిణామాలు
- ఎంపీ కకోలీ ఘోష్ నేతృత్వంలో రెబల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ
- తృణమూల్‌కు కేవలం ఎనిమిదిమంది సభ్యులే

# డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ భూదందాలు..

## సస్పెండ్ చేసిన ప్రభుత్వం

- హౌసింగ్ బోర్డులో భూసేకరణ అధికారిగా పనిచేసిన డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్
- అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడినట్లు ప్రాథమికంగా తేలిందని మంత్రి పొంగులేటి
- క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు



# బీఆర్ఎస్ చేసిన తప్పుల్ని సరిచేస్తుంటే.. మాపై నిందలా?

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రిమంత్రి శ్రీధర్‌బాబు
- హిట్లర్ సిద్ధాంతాలను పాటిస్తామని సీఎం చెప్పలేదని స్పష్టం
- భూ కబ్జాదారుల గుండెల్లో భయం పుట్టిస్తుంటే ఓర్వలేకపోతున్నారు



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జూన్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబలితో ఆరోగ్య రక్షణకు శ్రీకారం

### ప్రజల సంక్షేమమే లక్ష్యం : మోహన్‌రావు పాటిల్




**నిర్మల్ - భైంసా: జూన్ 08(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో బీజేపీ కార్యవర్గ సభ్యుడు,మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో అంబలి వితరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పాటిల్ మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో అంబలి శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.గతంలో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని,అదే సేవా స్ఫూర్తితో ఇప్పుడు అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రతిరోజూ ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్నామని,ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజా ట్రస్ట్ ఎల్లప్పుడూ సామాజిక బాధ్యతతో ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ,ప్రజా ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### శకల్ల గ్రామంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**జగిత్యాల/బుగ్గారం, జూన్ 8 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని గోపులపూర్, సిరికొండ, శకల్ల, యశ్వంతరావుపేట, గంగాపూర్ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బీర్పూర్ తిరుపతి, పంచిత ధర్మరాజు, పర్స రమేష్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం శకల్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కండ్లె మదన్, మరిపెల్లి రవీందర్ రెడ్డి, గైని శ్రీనివాస్, తుమ్మల రాజేష్, సిరికొండ ఉపసర్పంచ్ గజ్జెల విజయ్, కుంట మహేష్, శకల్ల ఉపసర్పంచ్ భీమన్న, గాలిపెల్లి వెంకన్న, నంది తిరుపతి, సుధీర్ సింగ్, రాజగౌడ్, సమిత్, బండారి మహేష్, గంగాపూర్ ఉపసర్పంచ్ గుర్రం తిరుపతి, రెంటం శ్రీధర్, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో సీడ్ టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీలు

**జగిత్యాల/బుగ్గారం, జూన్ 8 (తెలంగాణ వాణి విలేకరి)**



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుగ్గారం మండలంలోని విత్తన డీలర్ల దుకాణాలను మండల సీడ్ టాస్క్ ఫోర్స్ కమిటీ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా పత్తి విత్తనాల్లో నిషేధితమైన బీటీ-××× మరియు హెచ్‌టీ (HT) విత్తనాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ విత్తనాలను విక్రయించినట్లు గుర్తించి నట్లయితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అధికారులు విత్తనాల నిల్వలు, బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించారు. మండల పరిధిలో ఏ గ్రామంలోనైనా లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని పోలీసు శాఖ స్పష్టం చేసింది. అదేవిధంగా నకిలీ పత్తి విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విక్రయాల సమయంలో తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని విత్తన డీలర్లకు సూచించారు. ఈ తనిఖీలలో బుగ్గారం ఎస్సై జి. సతీష్, మండల వ్యవసాయ అధికారి అక్షిత పాల్గొన్నారు.

# మంత్రి గడ్డం వివేక్ చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్న పంకెర్ల కుమారస్వామికి ఘన సన్మానం

**చిగురుమామిడి, జూన్ 8 (తెలంగాణ వాణి విలేకరి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "శ్రమశక్తి" అవార్డు గ్రహీత పంకెర్ల కుమారస్వామి యాదవ్‌కు ఆయన చిన్ననాటి స్నేహితులు ఘనంగా సన్మానం చేశారు. ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేకొండ శివాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో 1990--91 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి బాల్యమిత్రులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమతో కలిసి చదువుకున్న రేకొండ గ్రామానికి చెందిన కుమారస్వామికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ప్రదానం చేయడం



గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకుంటూ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. శ్రమశక్తి అవార్డు గ్రహీత పంకెర్ల కుమారస్వామి మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి సన్మానించిన చిన్ననాటి స్నేహితులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కలువల సంపత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోడిశాల శ్రీనివాస్ గౌడ్, సభ్యులు జూపాక అంజయ్య, చడా సతీష్ రెడ్డి, దుద్దెల సుదర్శన్, పెద్ది సమ్మయ్య, జీడి నాగేష్, పీరల్ల తిరుపతి, పీరల్ల రవీందర్, గద్రతి సమ్మయ్య, అరిగెల తిరుపతి, బిల్ల తిరుపతి రెడ్డి తదితరులు, అలాగే 1990--91 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ కేంద్రాల తనిఖీ

### ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి రెహానా





**డిండి, జూన్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఖరీఫ్-2026 సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని డిండి మండలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి రెహానా, మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎస్ఐ సీహెచ్ బాలకృష్ణ సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిండి పట్టణంలోని అన్నదాత ట్రేడర్స్, ఏఆర్ఎస్‌కే విక్రయ కేంద్రాల్లో నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, బిల్ బుక్స్, విక్రయ రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, గడువు ముగిసిన లేదా నాణ్యతలేని ఎరువులు, పురుగుమందుల విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలని డీలర్లకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ ఉత్పాదకాలను కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ధృవీకరించబడిన డీలర్ల వద్ద నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే విత్తన ప్యాకెట్లపై ఉన్న బ్యాచ్ నంబర్, గడువు తేదీ, నాణ్యత వివరాలను పరిశీలించాలని తెలిపారు.ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఒకటి లేదా రెండు వర్షాలు కురిసిన వెంటనే తొందరపడి విత్తనాలు విత్తవద్దని సూచించారు. భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే విత్తుకోవాలని, లేకపోతే మొలకలు దెబ్బతిని దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## విశ్రాంతి ఉద్యోగులు నా కుటుంబ సభ్యులు

### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు జూన్ 8.; (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు (రిటైర్డ్ ఎంప్లాయిస్) తన కుటుంబ సభ్యులలాంటి వారిని.. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధి లోని మయూరి నగర్ కాలనీలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు హాజరయ్యారు. ఇటీవల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాశి, అయోధ్య, ఢిల్లీ, బెంగళూరు, మైసూర్, ఊటీ తదితర విహార యాత్రలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులకు





ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత 26 సంవత్సరాలుగా విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి తనకు ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు అందిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. వారి సంక్షేమం కోసం సహకార అందించడంతో పాటు, సమావేశాలు నిర్వహించేందుకు భవన నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందించామని గుర్తు చేశారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా.. పెన్షనర్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, సంఘం అధ్యక్షులు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, నాగభూషణం, పోచయ్య , బసవరాజు, అంజయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## చెరువు శిఖం భూములపై అక్రమ కబ్జాలు వెంటనే తొలగించాలి

### ఐటిడిఏ పిఓకు వినతిపత్రం అందజేసిన తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి

**ఏటూరునాగారం, జూన్ 8 (తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఆకులవారిగణపురం గ్రామంలో ఐటిడిఏ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ చెరువు శిఖం భూములపై జరుగుతున్న అక్రమ కబ్జాలు, నిర్మాణాల విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి ఆరోపించారు.ఈ మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేసి, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాటి నీలాద్రి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న భూ బదిలీ నియంత్రణ చట్టం (1/70) మరియు భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ నిబంధనలను కొందరు గిరిజనేతరులు బేఖాతరు చేస్తూ ప్రభుత్వ భూములను ఆక్రమించడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ప్రభుత్వ చెరువులకు సంబంధించిన శిక్కం భూములు ప్రజల సామూహిక అవసరాలు, నీటి సంరక్షణ, భవిష్యత్ తరాల ప్రయోజనాలకు ఎంతో కీలకమని, అలాంటి భూములపై రాజకీయ అండదండలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని అన్నారు.కొంతమంది గిరిజన యువతులను వివాహం చేసుకుని వారి పేర్లను అడ్డుపెట్టుకొని ఏజెన్సీ భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది కేవలం భూ ఆక్రమణ మాత్రమే కాకుండా ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కులపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు.చెరువు పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి రెవెన్యూ, ఐటిడిఏ, సర్వే శాఖల సంయుక్త బృందంతో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి చెరువు శిక్కం భూముల పూర్తి సర్వే నిర్వహించాలని కోరారు. అక్రమ కబ్జాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టవిరుద్ధ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు.భూముల రికార్డులను ప్రజల ముందుంచి పారదర్శకంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ, ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తే భారీ ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు."ఏజెన్సీ భూములు అమ్మకానికి కావు... ఆక్రమణలకు అసలు కావు. అవి ఆదివాసీల హక్కులు, భవిష్యత్ తరాల ఆస్తి" అని పేర్కొన్న తాటి నీలాద్రి, అధికారులు స్పందించకపోతే తుడుం దెబ్బ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు, కార్యాలయాల ముట్టడులు నిర్వహిస్తామని తెలిపారు.



## బసంతపురం ఐకేపీ సెంటర్‌కు సహకరించిన ఎమ్మార్వోకు ఘన సన్మానం

**రాజపేట, జూన్ 8 (తెలంగాణ వాణి విలేకరి):**
రాజపేట మండలంలోని బసంతపురం గ్రామంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ ద్వారా బసంతపురం, కాల్వపల్లి గ్రామాల రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించుకునే అవకాశం కల్పించినందుకు రాజపేట ఎమ్మార్వోను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఎమ్మార్వోతో పాటు ఏపీఎం అధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రైతులకు సకాలంలో సేవలు అందించడంలో అధికారులు చూపిన చొరవ ప్రశంసనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బసంతపురం సర్పంచ్ మేండు రత్నమాల, ఎంవీఆర్ ఫౌండేషన్ ప్రతినిధి మేండు భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ గుల్లపల్లి రాజు, వార్డు సభ్యులు మేండు ఉపేందర్ రెడ్డి, గంధమల్ల బాలకృష్ణ, కవిత, వడ్లకొండ రాములమ్మ, వడ్లకొండ సురేష్, మాధవి, ములకలపల్లి రమేష్, వీఏఓ మేండు పల్లవి, మేండు అనూష, సెంటర్ ఇన్‌చార్జ్ గంధమల్ల బాలకృష్ణ, మేండు ప్రశాంత్ రెడ్డి, మేండు మనీష్ రెడ్డి, గుల్లపల్లి అజయ్, మేండు సాయికుమార్ రెడ్డి, వడ్లకొండ మహేష్ తదితరులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మార్వో, ఏపీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డాట్ నెట్ డెవలపర్ల అన్వేషణలో గీతం




**పటాన్‌చెరు, జూన్ 8 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని అధునాతన సాంకేతిక పరిష్కారాల కేంద్రం (CATS) అనుభవజ్ఞులైన డాట్ నెట్ డెవలపర్ల నియామకానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 13, 14 తేదీల్లో జరిగే ప్రత్యక్ష ఇంటర్వ్యూలకు హాజరుకావాలని విశ్వవిద్యాలయం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.పటిష్టమైన సాఫ్ట్‌వేర్ పరిష్కారాల రూపకల్పన, అభివృద్ధి, అమలులో 3 నుంచి 20 సంవత్సరాల అనుభవం కలిగిన ప్రతిభావంతులైన నిపుణులను ఎంపిక చేయనున్నట్లు తెలిపింది. అభ్యర్థులకు **ASP.NET, MVC, .NET Core, Web API,** ఎాయూ ఎవతీజవతీ డేటాబేస్ టెక్నాలజీలలో మంచి సాంకేతిక పరిజ్ఞానం ఉండాలని సూచించింది.కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొంది. ఎడ్యుకేషన్ టెక్నాలజీ (**EdTech**) లేదా హెల్త్‌కేర్ ఐటీ సిస్టమ్స్‌లో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అభ్యర్థుల అనుభవం, నైపుణ్యాలు, బాధ్యతల ఆధారంగా వార్షిక వేతన ప్యాకేజీ రూ.3.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు, అవసరమైతే అంతకంటే ఎక్కువగా కూడా ఉండవచ్చని తెలిపింది. అసాధారణ ప్రతిభ కలిగిన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీలు అందించనున్నట్లు పేర్కొంది. నియామక ప్రక్రియలో పాల్గొనదలచిన అభ్యర్థులు గీతం అధికారిక వెబ్‌సైట్ **www.gitam.edu**ను సందర్శించి లేదా నోటిఫికేషన్‌లో పొందుపరిచిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చని వివరించింది. అత్యున్నత నైపుణ్యాలు కలిగిన సాంకేతిక నిపుణులను ప్రోత్సహించడం, జాబూ విభాగాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ నియామక కార్యక్రమాన్ని చేపట్టినట్లు గీతం యాజమాన్యం వెల్లడించింది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**ఇబ్రహీంపట్నం జూన్ 8 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ లో ఎంపీడీవో సిహెచ్ గణేష్ మాట్లాడుతూ వర్షాకాల సన్నద్ధత,సురక్షిత త్రాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ మన సంరక్షణ,మొక్కల పెంపకంవనమహోత్సవం,ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, వరద నివారణ చర్యలు వంటి వదలకు అంశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రామకృష్ణ రాజు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ బద్దం గోపి పంచాయతీ కార్యదర్శి పుల్ల రామకృష్ణ, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్,వార్డ్ మెంబర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి ప్రజావాణిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ హెచ్చరిక.



**నల్గొండ జూన్ 8( తెలంగాణ వాణి ప్రతినిధి )**

సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలు విని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు.అయితే క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల సత్వర పరిష్కారం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 30 న, జి ఓ 3 ద్వారా డివిజన్ స్థాయిలో కూడా జిల్లా స్థాయిలో మాదిరిగానే తప్పనిసరిగా ప్రజావాణిని నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు నల్గొండ జిల్లాలోని నల్గొండ,దేవరకొండ,మిర్యాలగూడ,చండూరు డివిజన్లలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.అయితే చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి కూడా పిర్యాదుదారులు చందం పేట,నెరేడుగొమ్ము లాంటి సుదూర ప్రాంతాలనుండి జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తుందని అక్కడే సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ తెలియజేశారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం ఉదయం వ్యాయామం తప్పనిసరి

### చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి



**తెల్లాపూర్, జూన్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, ప్రతిరోజూ ఉదయం వ్యాయామం చేయడం అలవాటుగా మార్చుకోవాలని తెల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొన్న ఆయన, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో క్రమబద్ధమైన వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఉదయం నడక, యోగా, వ్యాయామం వంటి శారీరక కార్యకలాపాలు శరీరాన్ని దృఢంగా ఉంచడంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయని వివరించారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయాలని ఆయన సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన మార్నింగ్ వాక్, వ్యాయామ కార్యక్రమంలో స్థానికులు, యువకులు, స్ఫూర్తి యోగా సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ వ్యాయామం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు, జూన్ 8 (తెలంగాణ వాణి)**

: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గోదాం సీల్స్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు.గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను కూడా పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్రమం తప్పకుండా ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటల భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి కల్పించాలి

### పాఠశాలలు, వసతి గృహాల పునఃప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: మంత్రి సీతక్క

**ములుగు, జూన్ 8 (తెలంగాణ వాణి):**

విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పాఠశాలలు, వసతి గృహాల పునఃప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి హైదరాబాద్ నుంచి టెలిఫోన్ ద్వారా హాజరైన మంత్రి సీతక్క అధికారులకు పలు సూచనలు చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల, వసతి గృహంలో



అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి భవనాలు, తరగతి గదులు, వసతి గృహ గదులు, వంటశాలలు, భోజనశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల ఆవరణల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి, సంప్రదాయాలు, మంచి అలవాట్లపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే "నమస్కారం -- మన సంస్కారం" అనే భావనను విద్యార్థుల్లో పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, విద్యకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# భూ కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- ప్రజావాణిలో విన్నవించిన మన్నెంపల్లి పంచాయతీ పాలకవర్గం
- తక్షణం విచారణ జరపాలని పాలనాధికారి ఆదేశం

**కరీంనగర్/తిమ్మాపూర్ జూన్ 08 (తెలంగాణ వాణి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో గత 45 సంవత్సరాల క్రితం మా గ్రామ స్తులందరూ చందా వేసుకుని వైద్య సదుపాయం నిమిత్తం కొనుగోలు చేసుకున్న భూమి (డీఎంహెచ్‌వో పేరు మీద రిజిస్ట్రేషన్ కాబడిన) సర్వే నంబర్ 6 లో ఎకరం భూమిని కొందరు కబ్జా చేస్తున్నారు. దీనిపై గతంలో తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ తోపాటు పంచాయతీ పాలక వర్గం ఫిర్యాదు చేసింది.సర్వే చేసిన అధికారులు కబ్జాను తొలగించడం లేదు.హద్దులు ఏర్పాటు చేయడం లేదు. దీంతో తాజాగా కలెక్టర్ దృష్టికి సమస్యను






తీసుకెళ్లారు. 3 గుంటల స్థలం కబ్జా అయిన ట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారని,దీని విలువ రూ.50 లక్షలకుపైగానే ఉంటుందని తెలిపారు. భూమిని అన్యాక్రాంతము చేసిన వ్యక్తి నుండి తిరిగి గ్రామస్తులకు అప్పగించి హద్దులు ఏర్పాటు చేయించాలని సర్పంచ్ సునీత అనిల్ గౌడ్‌తోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామస్తు లు కోరారు.

**విచారణకు కలెక్టర్ ఆదేశం**

గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని సంబంధిత శాఖల అధికారు లను ఆదేశించారు.నిజ నిర్ధారణ చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞ తలు తెలిపారు.

# భాదితుల ఫిర్యాదులు సత్వరమే పరిశీలన

- జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్
- గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల: జూన్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయ బద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని



స్పష్టం చేశారు.ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి వినతులను స్వీకరించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి తక్షణ స్పందన అందిస్తున్నామని పేర్కొన్నారు.

# ఎల్లారెడ్డి 7వ వార్డులో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**ఎల్లారెడ్డి, జూన్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 7వ వార్డులో వార్డు సభను మున్సిపల్ వైస్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే వార్డు సభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీల శుభ్రత, వీధి దీపాల నిర్వహణ, వర్షాకాలంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ చెత్త సేకరణ వాహనంలో వేయాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణలో ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. వర్షాకాలంలో డ్రైనేజీల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్లారెడ్డి అభివృద్ధి ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారంతోనే సాధ్యమైందని అన్నారు. వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ఇప్పటివరకు రోడ్లు లేని ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే సహకారంతో 7వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, అధికారి వెంకట్, కాంగ్రెస్ నాయకులు కొండెం గారి రాములు, కుక్కల ప్రశాంత్, బాలరాజ్, సతీష్, స్వరూప, నర్వ సతీష్, జక్కుల కృష్ణ, జక్కుల నరసింహులు, కిష్టయ్య తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి.

### బత్తుల రాజు ఏబీవీపీ హుస్నాబాద్ నగర శాఖ కార్యదర్శి.

**హుస్నాబాద్, జూన్ 08(తెలంగాణ వాణి ఆర్ సి)**

హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను వెంటనే మెరుగుపరచాలని, అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు హుస్నాబాద్ మండల వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల రాజు మాట్లాడుతూ జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు. పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్ర పరచడంతో పాటు అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, తరగతి గదుల్లో విద్యార్థులకు సరిపడా బల్లలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా పుస్తకాలు విక్రయించడం, అధిక ఫీజులు వసూలు చేయడంద్వారాతల్లిదండ్రుల పైఆర్థికభారం మోపుతున్నాయని ఆరోపించారు. విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చి విద్యను వ్యాపారంగా నిర్వహించడం దురదృష్ట కరమనిపేర్కొన్నారు. అనేక ప్రైవేట్ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు, ఆట స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు లేకపోయినా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని, ఇటువంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి తగిన చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, తల్లిదండ్రుల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హుస్నాబాద్ నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, నగర సంయుక్త కార్యదర్శులు రంజిత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ కూలీల రక్షణకై ఉద్యమించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్

**కొమురవెల్లి జూన్. 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలో ఉల్లంపల్లి సాయిలు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో పాల్గొని మాట్లాడుతున్న ఈ నెల 12వ తేదీన కొమురవెల్లి లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును తొలగించి కొత్తగా తీసుకొచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని అమలు చేసి ఉపాధి హామీ కార్మికుల పుట్టగొట్టే విధంగా ఉన్నాయి కాబట్టి వి బి జి రాంజీ చట్టాన్నిరద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని రెండు సార్లు ఫోటో తీసే పద్ధతిని రద్దు చేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనిని కొనసాగించాలి ఆయన పిలుపునిచ్చారువ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి హామీ పథకం బలోపేతం, భూ హక్కులు, కనీస వేతనాల పెంపు, సామాజిక భద్రత వంటి కీలక అంశాలపై ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మికుల ఉపాధి హామీ కార్మికుల సమస్యలు జిల్లా నలుమూలల నుంచి ఉపాధి హామీ కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరు రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పాసిగంటి బాలరాజు మ్యకల మల్లేశం కానుగుల రాజు తాడూరి కవిత బోశీధం నరసయ్య పుట్ట కనకయ్య సార్ల యాదయ్య పాల్గొన్నారు

# అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలో పూడిక తీత, డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించిన కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్



**కొత్తగూడెం, జూన్ 08 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో కలిసి సంఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

మేయర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పూడిక తీత, డ్రైనేజీ క్లీనింగ్ పనులు చేపట్టి, నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించే చర్యలను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రాధాన్యత అని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే మేయర్ చొరవను స్థానికులు అభినందించారు. ప్రజల పట్ల ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ, బాధ్యతాయుతమైన వ్యవహారశైలిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండి నర్సింహా, దావూద్, దాసరి శ్రీనివాస్, 52వ డివిజన్ కార్యదర్శి ధనరాజ్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూన్:08(తెలంగాణ వాణి ప్రతినిధి)**
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండల కేంద్రం, యాకర్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, ఇంకా పూర్తి చేయాల్సిన కొనుగోలు ఎంత ఉందో అడిగారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన ఇతర ప్రాంతాల నుంచి హమాలీలను అదనంగా సమకూర్చుకొని ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలుపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, మిగిలిన ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ తక్షణమే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం ఖానాపూర్ మండల కేంద్రం, మస్కాపూర్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మొత్తం కొనుగోలు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ తనిఖీలలో కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తహసిల్దార్లు విజయ కాంతారావు, సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయ విధానాన్ని రైతులందరు అలవర్చుకోవాలి.

**రైతులు పంట మార్పిడి చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారి వాణి**



**హుస్నాబాద్, జూన్ 8తెలంగాణ వాణి రూరల్**
ఏల్ నినో ప్రభావంతో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఎదురవుతున్న నేపథ్యంలో రైతాంగం సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ శాఖ ఏడీఏ వాణి సూచించారు. హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ క్లస్టర్ గ్రామాల పరిధిలో సమగ్ర వ్యవసాయ క్లస్టర్ కార్యక్రమంలో భాగంగా మీర్జాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేపట్టాలని, ఒకే పంటపై ఆధారపడకుండా పప్పుధాన్యాలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డీపీఎం వాసుదేవ్ మాట్లాడుతూ ఐఎఫ్‌సీ గ్రామాల్లో రైతులకు వివిధ సేవలు అందించేందుకు పల్లె మహిళా జీవనోపాధుల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, సేంద్రియ ఎరువులు తదితర అవసరమైన సామగ్రి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఏపీఎం తిరుపతి మాట్లాడుతూ భూసార అభివృద్ధి, చెరువుల పూడికతీత పనులకు చర్యలు చేపట్టామని, అలాగే వ్యవసాయ ఉత్పత్తుల విలువ వృద్ధి కోసం ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు దిశగా రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వాసన్ ఎన్జీవో ప్రతినిధి అనిల్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మీర్జాపూర్ క్లస్టర్‌పై సమగ్ర నివేదిక రూపొందించామని, దానికి అనుగుణంగా ప్రభుత్వ శాఖలు, ఇతర సంస్థల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారి పూజ మాట్లాడుతూ పంట మార్పిడి కార్యక్రమంలో రైతులందరూ భాగస్వాములు కావాలని, ఇందుకు వ్యవసాయ శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ సర్పంచ్ సంపత్ కుమార్, బల్లునాయక్ తండా సర్పంచ్ జవహర్, సీసీ బిక్షపతి, ఏఈవో సంగీత, ఉపసర్పంచ్ లుస్వర్ణకుమార్, మౌనిక, వీవో అధ్యక్షులు వాణి, భారతి, శారద, వీవోఏలు సుదర్శన్, సునీత, నిర్మలతో పాటు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల వేట ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**మహాదేవపూర్ జూన్ 8 తెలంగాణ వాణి**
భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గుప్త నిధుల వేట కొనసాగిస్తున్నారని పక్క సమాచారంతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలోని సిసిఎస్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గుప్తనిధుల కోసం అన్వేషణ జరుపుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గత ఆరు నెలలుగా కాలేశ్వరం పరిసర ప్రాంతాల్లో గుప్తనిధుల కోసం అన్వేషిస్తున్నట్లు వారు వెల్లడించారు. వారి వద్ద నుంచి గుప్తనిధుల అన్వేషణకు ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆదిలాబాద్ కు చెందిన విద్యారపు వెంకటరమణ ప్రసాద్ టీచర్స్ కాలనీ హనుమకొండ కు చెందిన వాల బోజు శ్రీనివాస్ సుధా నగర్ గా గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు సీసీఎస్ సీఐ రమేష్ తెలిపారు. గుప్తనిధుల పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# జీవగడ్డ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం



నలభై ఒక్కేళ్ళ కింద కరీంనగర్ కేంద్రంగా సామాజిక ఉద్యమకారుడు భాగ్యనగర్ విజయ్ కుమార్ సంపాదకత్వంలో ప్రారంభించిన"జీవగడ్డ" సాయంకాలం దినపత్రిక ఎందరో సామాజిక స్పృహ కలిగిన ఆణిముత్యాల్లాంటి జర్నలిస్టులను ఉత్పత్తి చేయడమేకాదు, తెలుగు జర్నలిజంలో నూతన అధ్యా యాన్ని సృష్టించింది. జీవగడ్డ సాయంకాలం దినపత్రిక 1985లో ప్రారంభించబడి 1991 వరకు కొనసాగి,ఆగి పోయినప్పటికీ ఆ పత్రిక ఆనాటి జర్నలిస్టుల్లో నాటిన మానవవిలువలు అమూల్యమైనవి. అలాంటి జీవగడ్డ పత్రికలో పనిచేసిన మిత్రుల ఆత్మీయ సమావేశం ఆది వారం (07.06.2026) రోజున హైదరాబాద్ సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో జరిగింది.
జీవగడ్డలో జర్నలిస్ట్ జీవితాన్ని ప్రారంభించి, సామాజిక విశ్లేషకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా పనిచేసి, ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా పనిచేస్తున్న ప్రొ.ఘంటా చక్రపాణి ప్రేరణతో ఏర్పాటైన సమావేశం ఆయన అధ్యక్షతన దాదాపు రెండున్నర గంటలపాటు స్ఫూర్తి దాయకంగా కొనసాగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంఘాల సమాఖ్య చైర్మన్, జర్నలిస్ట్ వై.ఎస్.శర్మ జీవగడ్డ మిత్రు లను ఒకదగ్గరికి తీసుకు వచ్చిండు. జీవగడ్డలో జర్నలిజం అక్షరాలను అభ్యసించిన ప్రముఖ కవి,డాక్టర్ దాశరథి స్మారక అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ సమావేశానికి స్వాగతం పలికారు.
సమావేశం ప్రారంభానికి ముందు జీవగడ్డ ఎడిటర్ భాగ్యనగర్ విజయ్ కుమార్ తోపాటు జీవగడ్డతో కలిసి నడిచిన కే.ఎన్.చారి, రేబెల్లి నరేందర్, నరెడ్ల శ్రీనివాస్, గోపు లింగారెడ్డిల అమరత్వాన్ని స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. పీపుల్స్ వార్ గ్రూప్ నుండి అజ్ఞాత జీవితాన్ని వీడి, జీవగడ్డ పత్రిక ద్వారా జర్న లిస్ట్ జీవితాన్ని ప్రారంభించి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంను వ్యవస్థాపన చేసి, నమస్తే తెలంగాణ పత్రిక సంపాదకులుగా పనిచేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జీవగడ్డ పత్రికకు నైతిక స్థైర్యాన్ని, అందించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, మన తెలంగాణ పత్రిక సంపాదకులు దేవులపల్లి అమర్, జీవగడ్డ పత్రిక సంపాదకులు విజయకుమార్ కు సన్నిహిత సాహితీ మిత్రులు, ప్రముఖ జర్నలిస్ట్, కవి, రచయిత టంకశాల అశోక్, విజయ్ కుమార్ కు సన్నిహిత ఉద్యమ మిత్రుడు, తెలంగాణ శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, జీవగడ్డ నుండి జర్నలిస్ట్ జీవితాన్ని ప్రారంభించిన ప్రముఖ జర్నలిస్ట్, రచయిత, తెలంగాణ జెఏసి మాజీ కోఆర్డినేట్ పిట్టల రవీందర్ లు సమావేశంలో పాల్గొని జీవగడ్డలో తమ ప్రస్థానాన్ని, విజయ్ కుమార్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకోవడం జీవగడ్డ సాయంకాలం దినపత్రిక ఔనత్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ
సమావేశంలో జర్నలిస్టులు ఆవునూరి సమ్మయ్య (హుజూరాబాద్), అన్నవరం దేవేందర్ (హుస్నాబాద్), వై.ఎస్.శర్మ (కరీంనగర్), ఎలగందుల రవీందర్ (కరీంనగర్) మంద భీం రెడ్డి (జగిత్యాల),ఇమ్మడి సంపత్ కుమార్ (హుజూ రాబాద్), పొడిశెట్టి వెంకట రాజం (సైదాపూర్), తిరున హరి మధుకుమార్ (హుజూ రాబాద్), విజయ్ కుమార్ సహచరి సబిత, ఇ.రాహుల్ కుమార్ (కరీంనగర్), ఆరేళ్లి శ్రీనివాస్ (చొప్పదండి) తదిత రులు జీవగడ్డ, విజయ్ కుమార్ తో ఉన్న అనుబంధాన్ని సమావేశంలో మాట్లాడి గుర్తు చేసుకున్నారు.
సమావేశంలో జీవగడ్డ పత్రిక న్యూస్ ఎడిటర్ గా పనిచేసిన కే.ఎన్.చారి సహచరి సులోచన,విజయ్ కుమార్ కుమార్తె సృజన,జీవగడ్డ మిత్రులు భీమోజు సదానం దం,కొత్తూరు సామ్యేలు లతో పాటు ముప్పై మందికి పైగా సమావేశానికి హాజయ్యారు.
సమావేశానికి జీవగడ్డ దినపత్రిక కాలమిస్ట్ రచయిత వారాల ఆనంద్,పత్రిక సర్కులేషన్,అడ్వర్టైజ్ మేనేజర్ గా పనిచేసిన నెల్లుట్ల వాసుదేవరావు, జీవగడ్డ దిన పత్రిక ముద్రణ, ప్రచురణలో కీలక పాత్ర పోషించిన శారద ప్రింటింగ్ ప్రెస్ యజమాని బడికే నాగభూషణంతో పాటు పత్రికకు సహకరించిన, పత్రికలో పనిచేసిన కొంత మంది మిత్రులు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రొ.ఘంటా చక్రపాణి చేసిన ప్రతిపాదనమేరకు మూడు అంశాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అందులో...
1.జీవగడ్డ వెబ్సైట్ ను ప్రారంభించడం.
2.జీవగడ్డ పౌండేషన్ ను ఏర్పాటు చేయడం.
3.విజయ్ కుమార్ సారథ్యంలో వెలువడిన" విద్యుల్లత"మాస పత్రికల ను,జీవగడ్డ దినపత్రికలను డిజిటల్ రూపంలోకి తీసుకు రావడం. ఈ మూడు విష యాల నిర్వహణ బాధ్యత లను పిట్టల రవీందర్, అన్నవరం దేవేందర్, ఎలగందుల రవీందర్ లకు అప్పగిస్తూ తీర్మానం చేశారు.
చిన్న పత్రిక గా ప్రారంభమై సాహసోపేతమైన అడుగులు వేస్తూ జర్నలిజంలో నిజమైన ఫోర్త్ ఎస్టేట్ పాత్రను నిర్వ హించి ముందుకు నడిచిన
"జీవగడ్డ "మిత్రుల సమావే శాన్ని ఎంతో స్ఫూర్తిదా యకంగా నిర్వహించిన నిర్వాహకులు అభినంద నీయులు..
**ఆవునూరి సమ్మయ్య**

## నదీజలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**అన్యాయాలపై పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తాం**
**కొత్తగూడెం, జూన్ 08 (తెలంగాణ వాణి)**
కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటులో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కొత్తగూడెం క్లబ్ హాలులో బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి రూపొందించిన ఈ-క్లాస్ యాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. కృష్ణా, గోదావరి నదుల పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నదీ జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి-కావేరి అనుసంధానం జరిగితే అది తెలంగాణ భూభాగం నుంచే జరగాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలోనే స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగేలా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై మాజీ మంత్రి హరీష్ రావు కూడా పలు సందర్భాల్లో వివరించారని తెలిపారు.




కృష్ణా, గోదావరి జలాల పంపిణీలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని పార్లమెంటులో దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలతో కలిసి ప్రస్తావిస్తామని, కేసీఆర్ మార్గదర్శకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో, కేంద్రం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించడంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన లోక్‌సభ సభ్యులు విఫలమయ్యారని విమర్శించారు. యువతలో కేంద్ర ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు వందేళ్ల చరిత్ర ఉందని, దీనిని రైల్వే డివిజన్‌గా అభివృద్ధి చేయడంతో పాటు భద్రాచలం మీదుగా బస్తర్, మల్కాన్‌గిరి వరకు రైల్వే మార్గాన్ని విస్తరించాల్సిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే ఖమ్మం--కొత్తగూడెం పాల్వంచ--భద్రాచలం రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలతో అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని పార్లమెంటులో ప్రస్తావించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ-క్లాస్ యాప్‌ను యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు దిండిగల రాజేందర్, మానే రామకృష్ణ, కాపు సీతామహాలక్ష్మి, వనమా రాఘవ, సింధూ తపస్వి, అనుదీప్, వేల్పుల దామోదర్, రాజు గౌడ్, మల్లెల రవిచంద్ర, సత్యనారాయణ నాయక్, బోయినపల్లి సుధాకర్ రావు, రాంబాబు, భండారి రుక్మేందర్, ప్రసాద్, దారా బాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను కట్టుబానిసలుగా చూడటం సరికాదు: కూనంనేని సాంబశివరావు

- **సమస్యలు పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మె**
- **యాజమాన్యానికి నేడు సమ్మె నోటీస్**
- **12 ఏళ్ల ఆదాయ--వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 08 (తెలంగాణ వాణి)**
కార్మికుల శ్రమశక్తితో మనుగడ సాగిస్తున్న సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు, యాజమాన్యం కట్టుబానిసలుగా చూడటం సరికాదని, కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సింగరేణి వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. రుద్రంపూర్‌లోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో రెండు రోజుల పాటు జరిగిన వర్కర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ముగింపు సందర్భంగా సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని బంగారు బాతుగా ఉపయోగించుకుంటున్నాయని, సంస్థ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా ఆదాయ వనరులను మాత్రమే వినియోగించుకుంటున్నాయని విమర్శించారు. ఉత్పత్తి, ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టి పెట్టకుండా సంస్థను బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక యంత్రాల వినియోగం పేరుతో కార్మికుల సంఖ్యను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, సింగరేణి బొగ్గు నాణ్యతపై అనవసర విమర్శలు చేస్తూ సంస్థ మనుగడను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును తగిన విధంగా మిశ్రమం చేసి పరిశ్రమలకు సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.




సింగరేణి నష్టాల్లో ఉందని చెబుతున్న యాజమాన్యం, ఆ నష్టాలకు కారణాలేమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 12 ఏళ్లలో సింగరేణి ఆదాయం, వ్యయాలు, లాభనష్టాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా చేపడుతున్న కొత్త ప్రాజెక్టులకు కార్మిక ఉద్యమ నాయకులు కొమరయ్య, శేషగిరిరావు, విఠల్‌రావు పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. సంస్థలో మారుపేర్ల సమస్య పరిష్కారం, సొంతింటి రుణ సదుపాయం, డిపెండెంట్లకు ఉద్యోగాలు, డిపార్ట్‌మెంట్ పోస్టుల భర్తీ, సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం వంటి 30 డిమాండ్ల సాధన కోసం గుర్తింపు సంఘం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. ఈ డిమాండ్ల సాధన కోసం సోమవారం యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేస్తున్నామని, న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే గతంలో జరిగిన ఆర్టీసీ సమ్మె కంటే పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిర్యాల రంగయ్య, కె. సారయ్య, కంది కట్ల వీరభద్రయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి. రావు, ముస్కె నమ్మయ్య, వంగా వెంకట్, వీరస్వామి తదితరులతో పాటు వివిధ ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి, సంక్షేమమే అంతిమ లక్ష్యం

- **సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**
- **కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**కోరుట్ల జూన్ 08 (తెలంగాణ వాణి)**
పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం, పేదలకు సంక్షేమ పథకాలను అందించాలనే అంతిమ లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. కోరుట్ల పట్టణ 31వ వార్డు కౌన్సిలర్ ఏలుగూరి శ్వేత కిరణ్‌లతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సి పల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని చెడిపోయిన రోడ్లు మరమ్మత్తులు చేయడంలో భాగంగానే 31వ వార్డులో స్థానిక వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని కోరుట్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. 31వ వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు



జువ్వాడి కృష్ణారావు సంపూర్ణ సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 31 వ వార్డు కౌన్సిలర్ ఏలూరు శ్వేత కిరణ్, అధికారులు, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం



**కొత్తగూడెం, జూన్ 08 (తెలంగాణ వాణి)**
చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ లక్ష్యంగా ఈ టీకాను 2011 ఏప్రిల్ 1 నుంచి 2012 జూన్ 1 మధ్య జన్మించిన 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హెచ్‌పీవీ వైరస్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, గర్భాశయ క్యాన్సర్ నివారణలో టీకా ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. అర్హులైన బాలికల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ఈ టీకా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకృష్ణ, సీహెచ్‌వో మహేందర్, ఏఎన్ఎంలు ఎం.ఎస్. లక్ష్మి, పి. అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతకు భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి**



**హుస్నాబాద్, జూన్ 8 (తెలంగాణ వాణి ఆర్‌సి)**
హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 4, 6, 7, 9, 16 వార్డులలో సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు. వార్డు సభల అనంతరం ఆయా వార్డుల్లో రోడ్ల శుభ్రత, డ్రైనేజీల పరిశుభ్రత, మొక్కల నాటడం, క్రిమిసంహారక మందుల పిచికారీ, బ్లీచింగ్ చల్లడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ, పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతకు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) నిబంధనల ప్రకారం ఇంటి చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘం చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. అలాగే వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కోరుతూ, వాటి పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు పిల్లి తిరుపతి, గడిపె సంపత్, వైద్యం కిరణ్ ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యురాలు పున్న లావణ్య, మున్సిపల్ అధికారులు, జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ప్రభాకర్



**ధర్మారం, జూన్ 8 (తెలంగాణ వాణి)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి (ఎంఈఓ) ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని తెలిపారు. పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రీడింగ్ ఛాంపియన్‌షిప్, క్రీడా పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం అల్పాహారం, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫామ్‌లు అందజేస్తోందని వివరించారు. గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ, పత్తిపాక ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతోందని, విద్యతో పాటు క్రీడలు మరియు ఇతర రంగాల్లోనూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ, సర్పంచ్, ఉపాధ్యాయ బృందం, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, వీవోఏలు, యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సమక్షంలో 10 మంది విద్యార్థులు పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రవేశాలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు గంధ్రాతి శ్రీలత, అరుణశ్రీ, ఉపసర్పంచ్ పూసాల మల్లేశం, సీఆర్పీ ఎదుల్ల ప్రేమ్ సాగర్, అంగన్‌వాడీ టీచర్లు వినోద, వరలక్ష్మి, గ్రామ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్, వార్డు సభ్యుడు ఎదుల్ల అంజయ్య, యువశక్తి యూత్ క్లబ్ సభ్యుడు ఇర్ఫాన్, వీవోఏ శ్యామల, మాందాల హరీష్, రవికుమార్, రాజయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం తండ్రిని చంపిన పిల్లలు..

కుషాయిగూడ కోర్టు న్యాయమూర్తి సోమవారం సంచలన తీర్పునిచ్చారు. తండ్రిని చంపిన కొడుకు, కూతురుకు ఉరి శిక్ష, హత్యకు సహకరించిన భార్యకు జీవిత ఖైదు శిక్షను ఖరారు చేసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మల్కాజిగిరి పోలీసు స్టేషన్ పరిధి మౌలాలి ఆర్టీసీ కాలనీకి చెందిన మారుతి సుతార్ రైల్వే ఉద్యోగి. అతని పెన్షన్ బెనిఫిట్స్ పై కన్నేసిన భార్య గంగా భాయి, కొడుకు కిషన్ సుతార్, కూతురు ప్రాపుల్లా అలియాస్ పప్పిలు మర్డర్ కు ప్లాన్ చేశారు. మారుతి సుతార్ కు దత్తురా విషాన్ని అన్నంలో కలిపి రెండు రోజుల పాటు పెట్టారు. ఈ విషాహారం తిన్న మారుతి సుతార్ మరణించాడు. తర్వాత డెడ్ బాడీని మాయం చేసేందుకు ముక్కలు, ముక్కలుగా చేసి బకెట్ లో వేస్తుండగా తీవ్రమైన దుర్వాసన రావడంతో స్థానికులు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు

**హుస్నాబాద్, జూన్ 8 (తెలంగాణ వాణి ఆర్‌సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఉద్దేశించి ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం, తీవ్ర గాయాల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి



వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రజల భద్రతకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనల అమలు ఎంతో అవసరమని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుళ్లు మొగిలినాయక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేతి బచావో అభియాన్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి, జూన్ 8 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని అంతర్గాం, ముర్మూర్, ఎల్లంపల్లి, కుందనపల్లి గ్రామాలలో "కేతి బచావో (పొలాలను రక్షించండి) అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ నిపుణులు, అధికారులు ఆధునిక సాగు పద్ధతులు, భూసార పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నేల సారాన్ని పెంపొందించేందుకు పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులు, నీటిలో కరిగే ఎరువులను వినియోగించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని వివరించారు. పంట వ్యర్థాలను కాల్చివేయకుండా భూమిలో కలియదున్ని, ఎస్ఎస్పీ ఎరువును చల్లి సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని రైతులకు సూచించారు. దీని



ద్వారా భూసారం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి, పత్తి పంటలకు బదులుగా పెసర, కంది, మినుము, బొబ్బర్లు, నువ్వులు, చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. తప్పనిసరి పరిస్థితుల్లో వరి సాగు చేయాల్సి వస్తే తక్కువ కాల వ్యవధిలో పండే వరి రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, రైస్ మిల్లర్ల సూచనల మేరకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న సన్న వరి రకాలను సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ధరలు, లాభాలు పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం సర్పంచ్ దారవేణి జ్యోతి, ముర్మూర్ సర్పంచ్ మగ్గిడి స్వరూప, ఎల్లంపల్లి సర్పంచ్ ఆరుముల్ల మాధవి, కుందనపల్లి సర్పంచ్ ఆర్కుటి కొమురయ్య, మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) సతీష్, తహసీల్దార్ (ఎంఆర్‌ఓ) ప్రసాద్‌రావు, ఎంపీడీఓ తిరుపతి తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డీఏపీ అధిక ధరలకు విక్రయం.. డీలర్ లైసెన్స్ సస్పెండ్

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జూన్:08(తెలంగాణ వాణి ప్రతినిధి)**
రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ఎరువులను అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. భైంసా పట్టణంలో డీఏపీ ఎరువులను నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించిన ఘటనపై వ్యవసాయ శాఖ అధికారుల నివేదిక ఆధారంగా సంబంధిత డీలర్ లైసెన్సును సస్పెండ్ చేసినట్లు ఆయన సోమవారం వెల్లడించారు. వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు డీఏపీ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మరో నలుగురు ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి తాఖీదులు ఇచ్చినట్లు వెల్లడించారు. రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేయడం, ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించడం, నకిలీ విత్తనాల విక్రయం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు జరపడం వంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ఎరువుల దుకాణాలు, విత్తన విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఎరువులు, విత్తనాల సరఫరాలో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## క్యాతనపల్లి 17వ వార్డులో ప్రోటోకాల్ వివాదం

**మున్సిపల్ కమిషనర్ పై మండిపడ్డ బీఆర్ఎస్ నేత రాజారమేష్**

**రామకృష్ణాపూర్, జూన్ 08 (తెలంగాణ వాణి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో ప్రోటోకాల్ వివాదం చోటుచేసుకుంది. కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఫోటోలు లేకపోవడంపై బీఆర్ఎస్ నాయకుడు రాజారమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వకుండా అధికారులు వ్యవహరించడం సరికాదని ఆయన మండిపడ్డారు. ప్రజల కోసం నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఫోటోలను ఫ్లెక్సీల్లో పొందుపరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ను మున్సిపల్ చైర్ పర్సన్ దళిత మహిళ కాబట్టి ఫ్లెక్సీలో ఫోటోలు వెయ్యలేదంటూ ప్రశ్నించిన రాజారమేష్, భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి హాజరైన పలువురు



నాయకులు కూడా ప్రోటోకాల్ విషయంలో అధికారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం కమిషనర్ స్పందిస్తూ, ఫ్లెక్సీ రూపకల్పనలో జరిగిన లోపాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటన స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు ఘన సన్మానం

**మందమర్రి, జూన్ 08 (తెలంగాణ వాణి విలేకరి)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రాజమహేంద్రవరం వేదిక గా జూన్ 6, 7 తేదీలలో జరిగిన 7వ ప్రపంచ తెలు గు సాహిత్య మహాసభల్లో మందమర్రికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, సింగరేణి కాలరీస్ పాఠశా ల కళ్యాణిఖని సీనియర్ హిందీ పండితులు విద్యా సాగర్ జామి ప్రసాదరావు జాతీయ సమన్వయక ర్తగా పాల్గొని విశేష గుర్తిం పు పొందారు.చైతన్య సారస్వత పరిషత్, శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ మహాసభలు దేశ విదేశాల నుంచి వచ్చిన సాహితీవే త్తలు, కవులు, రచయిత లు, భాషాభిమానుల సమక్షంలో వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా విద్యాసాగర్ జామి ప్రసాదరావు రచించిన విద్యా, సాహిత్య రంగాలకు సంబంధించిన పలు గ్రంథాలను సభా వేదికపై ఆవిష్కరించి విడుదల చేశారు.తెలుగు భాషా వికాసం, సాహిత్యాభి వృద్ధికి ఆయన అంది స్తున్న విశిష్ట సేవలను గుర్తించిన మహాసభల



నిర్వాహకులు, ప్రముఖ సాహితీవేత్తలు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రంతో మెమెంటో అందజేశారు.జాతీయ స్థాయి సాహిత్య వేదికపై సాహితీవేత్తగా ఈ గౌరవం లభించడం జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచిం దని,ఈ సందర్భంగా విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు పలువురు సాహితీవేత్తలు, విద్యావే త్తలు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## ఇందారం గ్రామంలో అక్రమ లేఅవుట్, మట్టి తరలింపుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**చెన్నూర్ ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు రేగుంట రాకేష్**

**జైపూర్, జూన్ 08 (తెలంగాణ వాణి):**
జైపూర్ మండలం ఇందారం గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్‌పై, అలాగే ఇందారం ఓసీపీ నుంచి ఎన్‌హెచ్ వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల కోసం మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ధర్మ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు రేగుంట రాకేష్ తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందారం గ్రామంలోని సర్వే నంబర్ 50లో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్ ఏర్పాటు చేస్తున్నారని, దీనిపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.అలాగే ఇందారం ఓసీపీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి మట్టిని తరలిస్తున్న లారీలు అధిక లోడుతో, టార్పాలిన్ కవర్లు లేకుండా, అతివేగంగా ప్రయాణించడం వల్ల ప్రజలకు



ఇబ్బందులు కలుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై శ్రీరాంపూర్ ఏరియా జీఎంతో కూడా మాట్లాడినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)తో సమావేశమై అక్రమ లేఅవుట్ అంశాన్ని వివరించగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లేఅవుట్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు రాకేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వర్మని నవీన్ కుమార్ పాల్గొన్నారు. ప్రజల భద్రత, ప్రభుత్వ నిబంధనల అమలులో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై దండేపల్లిలో అవగాహన సదస్సు

**మంచిర్యాల,జూన్ 08 (తెలంగాణ వాణి):**
ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై దండేపల్లి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించారు. తహసిల్దార్ రోహిత్ దేశ్‌పాండే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంచిర్యాల నియోజకవర్గ నాయబ్ తహసిల్దార్ (ఎన్నికలు) గడియారం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఎన్నికల అధికారులు, బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణ విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో చేపట్టాలని సూచించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో నాయబ్ తహసిల్దార్ మాధవి, మండల పరిధిలోని బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కీలకమని అధికారులు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్



**మంచిర్యాల,జూన్ 08 (తెలంగాణ వాణి):**
ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలను నిషేధించాలి

**డీవైఎఫ్ఐ హుజూర్‌నగర్ పట్టణ కమిటీ డిమాండ్**



**హుజూర్‌నగర్, జూన్ 8 (తెలంగాణ వాణి)**
హుజూర్‌నగర్ పట్టణ డీవైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా, పాఠశాలల్లోనే పుస్తకాలు విక్రయించడం, అడ్మిషన్ ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలను నిషేధించి, ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు గొబ్బి రాము, రామాల అనిల్, శంకర్, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసీ నూతన పీఓ బింగి మాధవరావుకు ఘన సన్మానం



**టేకులపల్లి, జూన్ 08 (తెలంగాణ వాణి)**
టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన బింగి మాధవరావును కోరం సురేందర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం కోరం సురేందర్ మాట్లాడుతూ..కోయగూడెం ఓసీలో బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాలని,లోడింగ్ సామర్థ్యాన్ని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నూతన పీఓను కోరారు. అదేవిధంగా,మైనింగ్ ప్రాంతంలోని అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయని,రవాణాకు ఇబ్బంది లేకుండా వాటిని త్వరితగతిన బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై నూతన పీఓ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కోల్ కాంట్రాక్టర్ వడియాల చిట్టిబాబు,ఇల్లందు డివిజన్ టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు,ఉప అధ్యక్షులుడఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, కార్యదర్శి అరవ వెంకటేష్, నాయకులు అశోక్, ఆరిఫ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**




**భద్రాచలం, జూన్ 8 (తెలంగాణ వాణి)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా నేరుగా తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన పలు దరఖాస్తులు అందినట్లు తెలిపారు. స్వీకరించిన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత డివిజన్ స్థాయి అధికారులకు పంపుతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ తోట రవికుమార్, డీఎల్పీఓ సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ సతీష్‌తో పాటు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## హోటళ్లలో పారిశుద్ధ్య నిబంధనలు తప్పనిసరి.

- **హోటల్ యజమానికి రెండు వేల రూపాయలు జరిమానా.**
- **హుస్నాబాద్ మున్సిపల్ అధికారులు.**

**హుస్నాబాద్ జూన్ 08 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ పట్టణంలోని ఓ హోటల్‌లో అపరిశుభ్ర పరిస్థితులపై పత్రికలో ప్రచురితమైన కథనాన్ని మున్సిపల్ అధికారులు తీవ్రంగా పరిగణించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీల్లో పరిశుభ్రత లోపాలు గుర్తించడంతో హోటల్ యాజమాన్యానికి రూ.2 వేల జరిమానా విధించారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే విధంగా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలుతీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, అధికారి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు ఉంటే జాగిలాలకు చిక్కినట్టే

- **గంజాయి రహిత సమాజం కోసం పోలీసుల విస్తృత తనిఖీలు**
- **యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : ఎస్సై రాజేందర్**

**టేకులపల్లి, జూన్ 8 (తెలంగాణ వాణి)**
మండలంలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పోలీస్ జాగిలాలతో (స్నిఫర్ డాగ్స్) విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు సూచనలతో టేకులపల్లి మండలంలో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పాత గంజాయి నేరస్తుల నివాసాలు, నిర్మానుష్య ప్రాంతాలు, అనుమానాస్పద ప్రదేశాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాలతో సోదాలు నిర్వహించారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు దాచి ఉంచినా ఈ జాగిలాల ద్వారా గుర్తించడం సాధ్యమవుతుందని పోలీసులు తెలిపారు. తనిఖీల అనంతరం గ్రామస్థులు, యువతకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ, యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్షణిక ఆనందం కోసం చెడు అలవాట్లకు బానిసై తమ ఆరోగ్యం, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. యువత చదువుపై దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో మంచి



స్థాయికి చేరుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో మెలుగుతూ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సమాజాన్ని గంజాయి వంటి మాదకద్రవ్యాల బారినుంచి కాపాడేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్సై రాజేందర్ విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎక్కడైనా గంజాయి అమ్మకాలు, రవాణా లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. నిషేధిత మత్తు పదార్థాలను కలిగి ఉన్నా, విక్రయించినా లేదా వినియోగించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలు, అవగాహన కార్యక్రమంలో టేకులపల్లి పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు



పాల్గొన్నారు.

# గిరిజన యువతకు నైపుణ్య శిక్షణలు

- **జూన్ 12లోపు నిరుద్యోగుల వివరాలు పంపాలి**
- **2,500 మంది గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు**

**కల్పించడమే లక్ష్యం: ఏపీఓ డేవిడ్ రాజ్**

**భద్రాచలం, జూన్ 8 (తెలంగాణ వాణి)**
గిరిజన యువతి, యువకులకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ తెలిపారు. సోమవారం తన చాంబర్ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఎంపీడీవోలతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆరు ప్రధాన రంగాలకు చెందిన 25 రకాల కోర్సుల్లో 2,500 మంది గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు 90 రోజులపాటు వృత్తి నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు



వారి నైపుణ్యాలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే స్వయం ఉపాధి కోసం ముద్ర రుణాలు అందించే దిశగా కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం ప్రాంతాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలాల పరిధిలోని గ్రామాల్లో ప్రతి పంచాయతీ కార్యదర్శి కనీసం 10 మంది నిరుద్యోగ గిరిజన యువతి, యువకులను గుర్తించి వారి వివరాలను జూన్ 12లోపు సమర్పించాలని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. జూన్ 15 నుంచి శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, అభ్యర్థుల జాబితాలో పేరు, మొబైల్ నంబర్, ఎంపిక చేసుకున్న కోర్సు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో దండోరా వేయించి యువతకు అవగాహన కల్పించాలని, సర్పంచులు, యువజన ప్రతినిధుల సహకారంతో అర్హులైన యువతను శిక్షణలకు ప్రోత్సహించాలని కోరారు. ఏవైనా సందేహాలు లేదా అదనపు సమాచారం కోసం ఖమ్మంలోని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఐటీడీఏ కార్యాలయంలోని జేడీఎంను సంప్రదించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జేడీఎం హరికృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను సర్కారు పాఠశాలల్లో చేర్పించాలి



**టేకులపల్లి, జూన్ 08 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి, డ్రాపౌట్లను తగ్గించడానికి టేకులపల్లి మండలకేంద్రంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ దివ్యాంగ, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మా ఇంటింటా బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కరపత్రాలు, బ్యానర్లు, ద్వారా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం, మధ్యాహ్న భోజనం,ఉచిత పుస్తకాలు వంటి సౌకర్యాలను వివరిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. బడిబాట ప్రచారం, ఇంటింటా సందర్శన,ఇంటింటికీ తిరిగి బడి వయస్సున్న పిల్లలను గుర్తిస్తున్నారు.సదుపాయాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య,ఉచిత యూనిఫాంలు,పుస్తకాలు,ఇతర సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరిస్తున్నారు.స్కూల్ మానేసిన విద్యార్థులను,బడి ముఖం చూడని చిన్నారులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రేరణ చేస్తూన్నారు.తమ పిల్లలను ప్రైవేటుకు పంపించకుండా సర్కారు పాఠశాలల్లో చేర్పించాలని,ప్రైవేట్ పాఠశాలల్లో వేల రూపాయలు ఫీజులు చెల్లించినప్పటికి నాణ్యమైన విద్యా అందక తల్లిదండ్రులు ఒత్తిడికి గురికాకూడదని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఇంగ్లీషు మీడియం విద్య అందుబాటులో వుందని,నాణ్యమైన విద్యా ప్రభుత్వ పాఠశాల ద్వార మాత్రమె సాధ్యమని తెలియజేస్తూ ఇంటింటా ఊరు వాడ తిరుగుతూ బాడిఈడు పిల్లలందరినీ సర్కారు పాఠశాలల్లో చెర్పించే విదంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు రమేష్ ,శ్రీను,నరసింహ,ఈరు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి దరఖాస్తులకే ప్రాధాన్యం

**గిరిజన దర్బార్‌లో వినతుల వెల్లువ**

**సమస్యల పరిష్కారానికి శాఖల అధికారులకు ఆదేశాలు**

**భద్రాచలం, జూన్ 08 (తెలంగాణ వాణి)**
గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ఉద్దేశించిన పథకాల కోసం మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరించబడవని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు పూర్తి వివరాలతో పాటు సంబంధిత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను జతచేసి వినతి పత్రాలు సమర్పించాలని సూచించారు. సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో డేవిడ్ రాజ్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోడు భూముల సమస్యలు, ట్రైకర్ రుణాలు, విద్యుత్ సౌకర్యం, ఇందిరా గిరి జల వికాసం పథకం కింద బోర్లు, గురుకుల ప్రవేశాలు, వ్యక్తిగత రుణాలు, మత్స్య, ఇసుక సొసైటీల ఏర్పాటు, వైద్య సహాయం తదితర అంశాలకు సంబంధించిన పెద్ద సంఖ్యలో అర్జీలు అందినట్లు తెలిపారు. గిరిజనులు సమర్పించిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి గిరిజనునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు విడతల వారీగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే గిరిజన దర్బార్‌లో వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని డేవిడ్ రాజ్ ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## భాగస్వామ్య భూమి వివాదంతో తిరుమలగిరిలో ఉద్రిక్తత

**పొలం కొలతలకు అడ్డంకి వెనుదిరిగిన అధికారులు**

**బాలానగర్, జూన్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సోమవారం భూవివాదం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. భాగస్వామ్య భూమికి సంబంధించిన వివాదం నేపథ్యంలో అధికారులు చేపట్టిన పొలం కొలతల ప్రక్రియకు అడ్డంకులు ఏర్పడటంతో కొలతలను నిలిపివేశారు. గ్రామానికి చెందిన నేనావత్ హనుమంతు నాయక్ తన సోదరుల ద్వారా రావలసిన భూమి వాటా ఇప్పటికీ సక్రమంగా పరిష్కారం కాలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సంబంధిత భూమిలో అధికారులు కొలతలు నిర్వహించేందుకు వెళ్లగా, ఇతర భాగస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొలతలను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వివాదం మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు కొలతల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసి అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ సందర్భంగా నేనావత్ హనుమంతు నాయక్ మాట్లాడుతూ, భూమి వివాదానికి



సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతోందని ఆరోపించారు. మరోవైపు ప్రత్యర్థి వర్గం మాత్రం తమకు కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొంది. భూమి వివాదంపై స్పష్టత వచ్చే వరకు కొలతల ప్రక్రియ నిలిపివేసినట్లు సమాచారం. ఘటనకు సంబంధించి అధికారులు, పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

# హుస్నాబాద్ మండలంలో 5 నూతన ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం..

**బండారి మనీలా హుస్నాబాద్ మండల విద్యాధికారి.**

**హుస్నాబాద్ జూన్ 8 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ మండలంలో నూతనంగా మంజూరైన ఐదు పూర్వ ప్రాథమిక పాఠశాలలను 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాధికారి బండారి మనీలా తెలిపారు. ఈ పాఠశాలలు పొట్లపల్లి, మహమ్మదాపూర్, మాలపల్లి, మడద, పందిళ్ల స్టేజి ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటుచేయబడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు బోధించేందుకు స్థానిక అర్హులైన అభ్యర్థుల నుంచి బోధకులు, ఆయాల పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బోధకుల పోస్టులకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలని, పూర్వ ప్రాథమిక లేదా ప్రాథమిక విద్యా కోర్సు పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన బోధకులకు నెలకు రూ.8,000 గౌరవ వేతనం అందజేయనున్నారు. ఆయా పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించగా, ఎంపికైన వారికి నెలకు రూ.6,000 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు నోటిఫికేషన్ తేదీ నాటికి 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5సంవత్సరాలు, మాజీ సైనిక ఉద్యోగులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు. దరఖాస్తులను నేటి నుండి ఈ నెల 12 తేదీ వరకు సాయంత్రం 5 గంటల లోపు హుస్నాబాద్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తు



పత్రాలను సిద్దిపేట డిఇఓ వెబ్‌సైట్‌లో పొందవచ్చని, మరిన్ని వివరాల కోసం మండల విద్యాధికారి కార్యాలయంహుస్నాబాద్‌లో సంప్రదించాలని కోరారు.

## రైతు ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వ

- ధర్మోజి గూడెంలో ధాన్యం నిల్వ కోసం గోదాం ప్రారంభం
- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్,జూన్8 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ అండదండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ధాన్యం నిల్వ కోసం నూతన గోదాంను సర్పంచ్ జువ్వి నర్సింహ్మాతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా నూతన గోదామును ప్రారంభించామన్నారు. ఈ గోదాం సామర్థ్యం దాదాపు లక్ష ధాన్యం బస్తాలు వరకు ఉంటుందన్నారు. త్వరలోనే ధాన్యం కొనుగోలు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఐతరాజు లింగస్వామి, ఊదరి స్వామి, ఐతరాజు శివ, ఏపీఎం యాదయ్య, జీపీవో గాలయ్య, బద్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మూడు తండాలో కుల బహిష్కరణ కలకలం

- చేతబడి నెపంతో వేధింపులు.. భూమి ఆక్రమణ, ప్రాణహాని బెదిరింపులు
- న్యాయం చేయాలని బాధితుడు మూడ్ వస్త్రం కాంతి ఆవేదన



**టేకులపల్లి, జూన్ 8 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం పరిధిలోని మూడు తండాలో ఓ వృద్ధుడి కుటుంబాన్ని కుల బహిష్కరణకు గురిచేశారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. చేతబడి ఆరోపణలు చేస్తూ సామాజికంగా వెలివేయడంతో పాటు భూమి ఆక్రమణ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. బాధితుడు మూడ్ వస్త్రం కాంతి తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం తండాకు చెందిన తన పిన్ని మూడ్ హీమిలి మరణించగా, సాంప్రదాయం ప్రకారం తండా వాసుల నుంచి తండా పెద్దలు డబ్బులు, బియ్యం సేకరించారు. అయితే తమ కుటుంబాన్ని మాత్రం పూర్తిగా పక్కన పెట్టి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వెలివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.
దీనిపై గ్రామస్తులను ప్రశ్నించగా, తండా నాయక్ మూడ్ బిచ్చు, కార్బారీ మూడ్ రమేష్ ఆదేశాల మేరకే తమ ఇంటికి ఎవరూ వెళ్లకూడదని ఆంక్షలు విధించినట్లు చెప్పారని పేర్కొన్నారు. తమ కుటుంబాన్ని "చేతబడి కుటుంబం"గా ముద్ర వేస్తూ అవమానకరంగా మాట్లాడుతున్నారని, తండాలో జరిగే శుభకార్యాలకు హాజరుకావద్దని, తండాలో నివసించడానికి కూడా అనుమతించబోమని బెదిరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, తన సొంత స్థలంలో నాయక్ మూడ్ బిచ్చు, అతని కుమారుడు మూడ్ గణేష్ అక్రమంగా కిరాణా దుకాణం ఏర్పాటు చేశారని, ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని కోరగా తనపై దాడికి యత్నించి ప్రాణహాని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ కుల బహిష్కరణ కారణంగా కుటుంబంలోని చిన్నారులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని బాధితుడు వాపోయారు. గ్రామంలోని ఇతర పిల్లలు తమతో మాట్లాడకపోవడం, ఆడుకోవడానికి రాకపోవడంతో మనవలు, మనవరాళ్లు తీవ్ర నిరాశకు గురవుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు.
ఈ ఘటనపై టేకులపల్లి పోలీసులు వెంటనే స్పందించి, కుల బహిష్కరణ, భూమి ఆక్రమణ, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని బాధితుడు మూడ్ వస్త్రం కాంతి ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.
గమనిక: పై ఆరోపణలు బాధితుడు చేసినవే. సంబంధిత వ్యక్తుల వివరణ, అధికారుల స్పందన ఇంకా అందుబాటులోకి రావాల్సి ఉంది.

## ప్రజల భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ : ప్రజల భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కలెక్టర్ ప్రత్యేక చొరవతో సోమవారం నగరంలోని 41వ డివిజన్ వసంత్ నగర్ లో శ్రమదానం నిర్వహించారు. కలెక్టర్ తో పాటు నగర మేయర్ కూరగాయల ఉమారాణి, డిప్యూటీ మేయర్ సల్మా తహ సీన్, కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు స్థానికులతో కలిసి పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలాన్ని శ్రమదానంతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో శ్రమదానం అంశం లేనప్పటికీ, పరిసరాల పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములు చేయాలనే లక్ష్యంతో నిజామాబాద్ నగరంలో ప్రత్యేకంగా శ్రమదానం కారక్రమాన్ని చేపట్టారన్నారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఖాళీ స్థలాలు కబ్జాకు గురి కాకుండా కాపాడుకోవాలని, తద్వారా ఆ స్థలాలను స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్కులు, వాకింగ్ ట్రాక్ తదితర వాటి కోసం వినియోగించుకునేలా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ప్రస్తుతం శ్రమదానం చేసిన సుమారు 10 వేల చదరపు గజాల మున్సిపల్ స్థలాన్ని పరిరక్షించేందుకు సరిహద్దులను గుర్తిస్తూ బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఆహ్లాదాన్ని అందించేలా పూల మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు.

# రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్..

# నోటిఫికేషన్లతోపాటు ఫ్రీ డిజిటల్ కోచింగ్ : భట్టి విక్రమార్క

: ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించే దిశగా కృత నిశ్చయంతో పనిచేస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ.25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్‌కు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక, పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ భవనాలు ?భౌతికంగా కనపడేటు కట్టడాలు మాత్రమే కాదని.. వేలాది మంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. తెలంగాణలో నాలెడ్జ్ విప్లవానికి నాంది అని అన్నారు. నాలెడ్జ్ సెంటర్‌ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు తెలిపారు. నింబోలి అడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాల



నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఫైనాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు.
నాలెడ్జ్ సెంటర్‌లో?స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్‌లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలుగా నిలుస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే.. ప్రతీ నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయని తెలిపారు. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్న చోట నుంచే కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగాల నోటిఫికేషన్ లతోపాటు ఉచిత డిజిటల్ కోచింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.110 కోట్లని, ఈ ఏడాదే పనులు వేగంగా జరగడానికి బడ్జెట్‌లోనే రూ.50 కోట్లను కేటాయించామని ప్రకటించారు. కాచిగూడలోని నింబోలిఅడ్డా హాస్టల్‌ను పూర్తిగా ఆధునికీకరణ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ హాస్టల్‌కు బాబు జగ్జీవన్ రామ్ నాలెడ్జ్ సెంటర్‌గా నామకరణం చేస్తున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఇతర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా12 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు : మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సెక్రటేరియట్ లో రవాణా శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా 10 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, రాష్ట్ర స్థాయిలో 2 స్పెషల్ స్క్వాడ్‌లను తనిఖీలు ముమ్మరం చేయనున్నాయని ఆయన తెలిపారు. ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని



మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు.
విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులు, మినీ వ్యాన్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని... విద్యార్థుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు నడుపుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు రాష్ట్రంలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసి చంద్రశేఖర్ గౌడ్, డిటిసి రవీందర్ కుమార్, వెంకట రమణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా నిలిచిన యాప్.. యూరియా యాప్ : మంత్రి తుమ్మల

రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. రైతులకు అవసరమైన సమయంలో, అవసరమైన ప్రాంతంలో ఎరువులు అందుబాటులో ఉండేలా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణలో విజయవంతంగా అమలవుతున్న యాప్ పనితీరును పరిశీలించిన అనంతరం, పొరుగు రాష్ట్రాలు సైతం ఇదే తరహాలో ప్రత్యేక యాప్‌లను రూపొందించే దిశగా చర్యలు చేపడుతున్నాయని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమం, ఎరువుల పంపిణీలో పారదర్శకత, స్టాక్ నిర్వహణ వంటి అంశాల్లో తెలంగాణ నమూనా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ యాప్‌నకు ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రశంసలు లభించాయని తెలిపారు.
ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా యాప్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థను విస్తరించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సైతం ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ వానాకాలం నుండి పలు



రాష్ట్రాల్లోని పైలెట్ జిల్లాల్లో కేంద్ర ఎరువుల యాప్ ఎఫ్ఎస్ఏఎస్ (ఫర్టిలైజర్స్ స్కేల్స్ అప్లికేషన్ సిస్టం) అమలుచేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాల వారీగా డీలర్ల స్టాక్ నిర్ధారణకు షెడ్యూలింగ్ వ్యవస్థ, మండల మ్యాపింగ్ సదుపాయం, మీ సేవ కేంద్రాల ద్వారా, టెలిఫోన్ ద్వారా ఎరువుల బుకింగ్ విధానం, రైతుల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ప్రాంతంలోని డీలర్ల వద్ద అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను ముందుగానే తెలుసుకునే అవకాశం కల్పించామని మంత్రి వివరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు పలుమార్లు లేఖలు రాశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఇప్పటివరకు 3.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరిందన్నారు. మిగిలిన యూరియా కూడా సకాలంలో రాష్ట్రానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎరువుల సంస్థలతో నిరంతరం సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించామని చెప్పారు. అదేవిధంగా పోర్టులకు చేరిన యూరియా నిల్వలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు త్వరితగతిన తరలించేందుకు ప్రత్యేక అధికారిని నియమించామని తెలిపారు. రైతులకు మేలు జరిగే ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం, అపోహలు సృష్టించడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం ప్రతిపక్షాల వైఖరిగా మారిందన్నారు.

# ప్రజావాణి బాధితులకు జిల్లా కలెక్టర్ భరోసా

**కరీంనగర్ జూన్ 08 (తెలంగాణ వాణి)**
ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే లక్ష్యం తో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కరీంనగర్ జిల్లా లో వినూత్నంగా కొనసాగు తోంది.సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు.
ప్రత్యేకంగా వృద్ధులు,దివ్యాం గుల వద్దకే వెళ్లి వారి అర్జీలను స్వీకరించిన కలెక్టర్,సంబం ధిత అధికారులను సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలిం చి,సమస్యలకు తగిన పరి ష్కార మార్గాలు సూచించా లని అధికారులకు సూచించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ఫిర్యాదు లు,దరఖాస్తులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు.వివిధ శాఖల్లో ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుం డా వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 144 దరఖాస్తులు అందాయి.జిల్లాలో 4,6,8, 10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు జరుగు తున్నాయి.ప్రజావాణి కార్య క్రమానికి ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా గ్రామ సభల నిర్వహణకు జిల్లా యంత్రాం గం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,శ్రీనివాస్ రెడ్డి డీఆర్వో స్వామి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి,జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



**ఆటోలో వచ్చిన వృద్ధురాలు బొల్లం మల్లవ్వకు అండగా...**
గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బొల్లం మల్లవ్వ తన కుమారులు ఇబ్బందులకు గురిచేస్తున్నా రని ఫిర్యాదు చేసేందుకు ప్రజావాణికి హాజరయ్యారు. ఆటోలో వచ్చిన ఆమె పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ స్వయంగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు.తన కుమా రులు తనను వేధిస్తున్నారని మల్లవ్వ విన్నవించగా,వెంటనే స్పందించిన కలెక్టర్ మహిళా సంక్షేమ శాఖ అధికారిణి సరస్వతిని సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం అధికారులు గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించి, కుమారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేం దుకు కృషి చేశారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మల్లవ్వ సమస్యకు పరి ష్కారం లభించింది.





# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మెగా158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది



## త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?..

# నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యిండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యిండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు..

## 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ ఎంబీబీఎస్' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com